




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 04 నవంబర్ 2025


# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

## -ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు

2లో

# తంగెళ్ల అమృతమ్మకి నివాళులు:శెట్టి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్.. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు అత్తగారైన తంగెళ్ల అమృతమ్మ  దశ దిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మాటేటి రవి, సి హెచ్ విప్లవ్ కుమార్ మరియు గాదె లక్ష్మీ నారాయణ తదితరులు..

# మాన్యువల్ స్కావెంజింగ్ రహితంగా ఖమ్మం జిల్లా..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సుప్రీంకోర్టు ఆదేశాలతో జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ల పరిశీలన చేపట్టినట్లు, జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు కనుగొనబడలేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కావున ఖమ్మం జిల్లా మాన్యువల్ స్కావెంజింగ్ రహితంగా ప్రకటింపబడినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ...

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

## -కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి

## -ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు,

2లో

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి....

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## -ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి

## -విద్యాశాఖపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు



2లో



# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి....

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మొదటిపేజీ తరువాయి

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, ఈ ప్రక్రియ నవంబర్ 7 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసి పరిశుభ్రత పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో చెత్త, నిరుపయోగంగా ఉండే వస్తువుల డిస్పోజ్ సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖ ప్రమాణాలలో ఖమ్మం జిల్లా బాగా రాణిస్తుందని, పోషణ లోపం వివరాల నమోదులో కొంత వెనుకబడి ఉందని దీనిని కూడా అధిగమించాలని అన్నారు. జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం మేరకు కిచెన్ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు నవంబర్ 7 నాటికి అందించాలని డిఆర్డిఏ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు, అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే. ద్వారా పిల్లలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మండల పరిధిలో 5 శాతం ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే భోజనం నాణ్యతను పరిశీలించి నవంబర్ చివరి వరకు రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరైనప్పటికే 17 పనులు ఇంకా ఫీల్డ్ లెవల్ లో ప్రారంభం కాకపోవడానికి కారణాలను తెలుసుకొన్నారు. విద్యుత్ సరఫరా లేని 3 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు, 2 పాఠశాలలకు త్రాగునీటి సరఫరా, 7 పాఠశాలలకు గర్ల్స్ టాయిలెట్స్ , 76 బాయ్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ, జ్యోతి బా పూలే ఆర్ సి ఓ, బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, డి.టి.డబ్ల్యు.ఓ. విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ



మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలేం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

# అంచనాలు కాదు పరిహారమివ్వండి

### -రైతులను తీవ్రంగా నష్టపరిచిన అతివృష్టి
### -రైతు సంఘం సమావేశంలో బాగం
### - రైతాంగం దెబ్బతిన్న ప్రతిసారి పంటల నష్టపరిహారం అంచనా వేయడం వరకే



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

పరిమితమవుతున్నారని పరిహారం పరిహాసంగా మారుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రకృతి విపత్తు ఏర్పడిన ప్రతిసారి పాలకులు పంటల అంచనాలంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నాం న్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్య -అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది అతివృష్టి రైతులను తీవ్రంగా నష్టపరిచిందన్నారు. మొన్నటి వరకు అతివృష్టి కారణంగా మెట్ట పంటలైన పత్తి, అపరాలు, ఉద్యానవన పంటలు దెబ్బతినగా మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు రూ.30వేల పైబడి పెట్టుబడులు పెట్టారని తీరా కోతకు వచ్చే సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పూర్తిగా నేలవాలిందన్నారు. భారీ వర్షాల కారణంగా నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. పెట్టుబడులు పెరిగి దిగుబడులు తరిగి రైతులు నష్టపోతున్నారని ప్రకృతి సైతం రైతులపై పగబట్టినట్లుగా ఉందని హేమంతరావు తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించగానే నష్టం అంచనాలను వేస్తున్నామంటూ పాలకులు ప్రకటనలను జారీ చేస్తున్నారని కాని పరిహారం మాత్రం అందించడం లేదన్నారు. గడిచిన రెండేళ్లలో పలుమార్లు ప్రకృతి విపత్తులు -సంభవించాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది పత్తి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ డిమాండ్గానే మిగిలిందని ఇప్పుడు వరి రైతులకు ఆ పరిస్థితి తీసుకు రాకుండా వెంటనే పరిహారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉపకార వేతనముల దరఖాస్తులు సమర్పించాలి...

### -జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి



ఖమ్మం (సూర్య బ్యూరో):
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలకు సంబంధించి 2017-18 నుండి 2024-25 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించి, ఆయా ప్రిన్సిపాళ్లు దరఖాస్తు ఫారాలను ఈ నెల 20 లోగా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కార్యాలయం, ఎస్-30, 2వ అంతస్తు నందు సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా దరఖాస్తులు నో-ఫీజు అని ఈ-పాస్ వెబ్ సైట్ లో చూపించడం జరుగుతున్నదని, కళాశాలల యాజమాన్యం సంబంధిత శాఖ సోషల్ వెల్ఫేర్ లో గాని లేదా పియంయు సెంటర్ ను సంప్రదించి సంబంధిత ఫీ-స్ట్రక్చర్ ను ఈ-పాస్ వెబ్ సైట్ లో అప్డేట్ చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి అన్నారు. ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేసుకొనని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే, సంబంధిత కళాశాలల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని, అట్టి వారిపై శాఖాపర చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిపి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ ఏసిపి పర్యవేక్షణ లో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ, అర్ ఐ నాయిడు ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం వేరు వేరు ప్రదేశాలలో ( ముస్తఫానగర్, కాలవొడ్డు, ఖానాపురం) స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. శని, ఆదివారం కలిపి 61 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో మొత్తం 466 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. 128 రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ మోడీఫైడ్ సైలెన్సర్స్ మార్చడం జరిగింది. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడపరాదు. మీ వాహనాలకి నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడప రాదని ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ హెచ్చరించారు.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ...

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

మొదటిపేజీ తరువాయి

అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకో వాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తగూడెంలో మర్డర్

## - ఉలిక్కిపడ్డ గ్రామ ప్రజలు..

## -కుటుంబ కలహాలతో మహిళ హత్య





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ముత్తగూడెంలో సోమవారం ఉదయాన్నే గ్రామం లో హత్య జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తగూడెం గ్రామానికి చెందిన మొటపోతుల వెంకన్న కుమార్తె అఖిలను అదే గ్రామానికి చెందిన గునిగంటి మహేష్ కు గత మూడు సంవత్సరాల క్రితం ఇచ్చి పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా వివాహం చేశారు. గత సంవత్సరం నుంచి మహేష్-అఖిలకు మనస్పర్ధాలు తరుచు గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్దమనుషులు పంచాయతీ చేసిన ఫలితం లేదు. దీంతో మహేష్ విడాకులకు అప్లై చేసి కోర్టు నుంచి విడాకులు తీసుకున్నట్లు సమాచారం . పిల్లనిచ్చిన మామ వెంకన్న సోమవారం ఉదయం తన కుమార్తె అఖిలను కొడుకు మనోజ్, బావమరిది మహబూబాద్ జిల్లా దోర్నకల్ మండలం దేవునిసంకీస గ్రామానికి చెందిన యల్లి వెంకన్నలు మహేష్ ఇంటికి వెళ్లారు. మా అమ్మాయిని భార్యగా అంగీకరించాలని అడగడంతో అక్కడ స్వల్ప వాగ్వాదం జరిగింది.

అక్కడి నుంచి వెనుదిరిగిన వ్యక్తులు ఇంటికి వెళ్లి మెటపోతుల వెంకన్న, మహేష్, యల్లి వెంకన్నలు రెండు ద్విచక్రవాహనాలు మీద వెళ్లి కల్లు గీసే కత్తులతో మహేష్ పై దాడి చేసి. మహేష్ కడుపులోవెనుక నుంచి కత్తితో పొడిచారు. రక్తపుమడుగులో కొట్టుకుంటున్న కుమారున్ని చూసి తల్లి నాగమణి(50) అడ్డుపోగా ఆమె పై కూడా దాడి చేయడంతో అక్కడిక్కడే మరణించింది. స్థానికులు సహాయంలో మహేష్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి,ఎస్ హెచ్ వో సీఐ ఎం. రాజు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి విచారణ చేపడుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాత్ మరణంతో అక్కడ ఉప ఎన్నికలు అనివార్యమైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డికి పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచంద్రరావు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని కొంత ప్రాంతానికి గత పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం నుండి పోటీ చేసిన తాండ్ర వినోద్ రావుకి ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం జరిగినది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు సారధ్యంలో లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రతి బూతులో, ప్రతి గడపకు విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచిన వాటిని ప్రజలకు వినియోగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విఫలమయ్యాడని వివరిస్తూ ప్రచారాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్నారని,కేంద్రం నుండి అనేక వందల కోట్ల రూపాయలు విడుదల చేయిస్తున్న ఇక్కడి రేవంత్ సర్కార్ వాటిని వినియోగించడం లో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. 11వ తారీఖున జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి పట్టం కట్టాలని వారు ప్రజలను కోరారు. అలాగే ప్రచారంలో ఏ డివిజన్ కి వెళ్ళినా, ఏ ప్రాంతానికి వెళ్ళినా ప్రజలు భారతీయ జనతా పార్టీ ని విశేషంగా ఆదరిస్తున్నారని ఇది చాలా సంతోషకరమైన విషయమని, అలాగే ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా నిలుస్తుంది అని తాండ్ర వినోద్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు

## - సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్.



ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సింగరేణి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకానికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ ,ఐఎన్టియుసి నాయకులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసినారు. బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు , జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్

ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్ , శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలకు అడ్డు,అదుపు లేకుండా పోయింది: లింగాల , సండ్ర

## -సామినేని రామారావు హత్య పక్క దారి పట్టించే కుట్ర జరుగుతుంది

## -కేవలం మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయి..? భట్టి సమాధానం చెప్పాలి



చింతకాని సూర్య మేజర్ న్యూస్: సిపిఎం సీనియర్ నేత, మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య చాలా దారుణమని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఖండించారు.సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల ఆరాచకాలు పెరిగిపోయాయని ,ఎవరి అండతో హత్యలు జరుగుతున్నాయని ప్రశ్నించారు.హత్య రాజకీయాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్యను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని వారన్నారు. విచారణ పేరుతో సామినేని రామారావు కుటుంబాన్ని పోలీసులు వేధిస్తున్నారని అది సరైంది కాదని వారు అన్నారు.మధిర నియోజకవర్గంలో ప్రతిపక్షం లేకుండ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తుంది తీవ్ర విమర్శలు చేశారు. పోలీసులు అధికార పార్టీ ఒత్తిడికి లొంగకుండ,నిష్పక్షపాతంగా విచారణ జరిపి కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మాదినేని రమేష్, వత్సవాయి జానకి రామయ్య,బిఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకట రామయ్య, సీపీఎం మండల కార్యదర్శి రచబంటి రాము, నాయకుల కొల్లి బాబు,సామినేని అప్పారావు,వెంకటేశ్వర్లు, పానకాల రావు,వేముల నర్సయ్య, చావ హనుమంత్ రావు, కోపూరి నవీన్ పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

## సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ గుగులోత్ కుమార్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలు అనేవి ఇంటర్నెట్, కంప్యూటర్, మొబైల్ వంటి డిజిటల్ పరికరాలను ఆధారంగా చేసుకుని జరిగే నేరాలుఇవి వ్యక్తిగతం, ఆర్థికం, భద్రత పరమైన విషయాల్లో ప్రజలకు, సంస్థలకు, దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన నేరాలు"సైబర్ నేరాలుఅంటే కంప్యూటర్ లేదా నెట్‌వర్క్ ద్వారా జరిగే చట్టవ్యతిరేక చర్యలువీటిలో హ్యాకింగ్, వైరస్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచారం దొంగిలించడం, బ్యాంకు అఫ్రాడ్, డిజిటల్ హరాస్‌మెంట్ వంటి నేరాలు ఉంటాయిసైబర్ నేరాల రకాలు,వ్యక్తిగత డేటా దొంగి లించడం బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడంసోషల్ మీడియా ద్వారా మోసహ్యాకింగ్, పాస్‌వర్డ్ స్పామ్ మెసేజ్‌లు, డిజిటల్ స్టాకింగ్, హరాస్‌మెంట్‌సైబర్ నేరాలు వ్యక్తిగత జీవితాన్ని, ఆర్థిక స్థితిని, భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయమహిళలు, వృద్ధులు, పిల్లలు ఇంకా సోషల్ మీడియా ఎక్కువగా ఉపయోగించే వారు ఎక్కువగా మోసపోతున్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఉష. ఏఎస్ఐ వెంకటరత్నం. సేర్ప్ సిసి చైతన్య. వివో ఏ సుశీల బాయ్. మాస్సింగ్. బండి కల. గ్రామ సమైక్య అధ్యక్షులు. మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 04 నవంబర్ 2025

# ఉసిరి చెట్టు కింద దీపారాధన వనభోజనాల విశిష్టత



వైరా సూర్య ఆర్ సి:-

కార్తీక మాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరి చెట్టు ఎక్కడ ఉందా అని జనులు అన్వేషిస్తుంటారు ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైనా భోజనం చేయాలన్న ది హైందవ సాంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మనైన వెంట తీసుకెళ్లి మరి భోజనం చేస్తుంటారు ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవి ఇద్దరు కొలువై ఉంటారన్నది విష్ణు పురాణం కథనం ఉసిరి చెట్టును భూమాతగాను కొలుస్తారు దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అని కథనం ఇది సకల మానవాళి రక్షిస్తుందని విశ్వసిస్తారు వృద్ధాప్యాన్ని దరిచేరినివ్వని ఔషధ మొక్కల్లో ఉసిరికే ఉసిరి సాటి అని చెబుతుంది చరక సంహత అందుకే ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని చెబుతుంటారు సూతమహర్షి మనులందరితో కూడిన నైమా శరణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేసినట్టు కార్తీక పురాణం లో వర్ణించబడింది ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలు కలిగిన వృక్షాలు దామోదరునికి అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం వనభోజనాలు ప్రారంభానికి ముందు ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచి పూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలు పిల్లలు బంధువులు మిత్రులతో కలిసి వనభోజనాలు చేస్తారు శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడుతోను తోటి గోపి బాలకలతో కలిసి ఉసిరి మొదలైన మహా వృక్షాలు నీడన యమునా నది తీరాన బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలు చేశాడని భాగవతంలో వర్ణించబడింది ఉసిరి చెట్టు కింద శ్రీమహావిష్ణువును ఉసిరి కాయలతో దీపారాధన చేసేవారని చూడటానికి యమునికి కూడా శక్తి చాలదట ఉసిరి చెట్లు ఉన్న తోటలో వనభోజనాలు చేస్తే వారి మహాపాతకాలు సైతం తొలగిపోయి దాత్రి అంటే ఉసిరిక ఉసిరిక అంటే లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైనదని అంటారు కార్తీక మాసంలో ఈ ఉసిరికి కింద భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది.



ముస్లిం లో మొదట్లో దాత్రి దేవిని చెప్పారు దామోదర స్వామిని పూజించి మధు ర పదార్థాలు నివేదిం చాలి బంధుమిత్రులతో కలిసి ఉసిరి చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజ నాలుగా ప్రసిద్ధి ఉసిరి చెట్టు మీద ఈ కార్తిక మాసంలో నారాయణుడు ఉంటాడని అందుకనే ఆ చెట్టును దాత్రినారాయణుడిగా భావించి పూజలు చేయాలని శాస్త్రాలలో చెప్పారు ఉసిరి చెట్టుకు 8 వైపులా దీపాలు పెట్టి ఎనిమిది ప్రదక్షణలు చేయాలని ఈ ఉసిరి పత్రితో విష్ణువుకు పూజ చేయాలని పెద్దలు అంటుంటారు ఈ కాలంలోని ఉసిరికాయలు బాగా వస్తాయి ఉసిరి మన ఆరోగ్యానికి సంజీవిని లాంటిది రోజు ఒక ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి ఇందులో షడ్రుచులను చేదు తప్ప మిగతా ఐదు రుచులు ఉన్నాయి ఇది మన శక్తిని కాపాడుతుంది మన శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది శరీరంలో సమతుల్యం తీసుకొస్తుంది ఈ చెట్టు గాలి కూడా చాలా మంచిది అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలు పూజలు ప్రదక్షణలు వనభోజనాలంటూ ఎక్కువసేపు ఈ చెట్టు దగ్గర గడపాలని చెప్పారు.

## బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మృతుల కుటుంబాలకు కతన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వివాహ వేడుక వాయిదా

**-బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ నెల 7వ తేదీ, శుక్రవారం ఖమ్మం నగరంలోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో జరగాల్సిన మా కనిష్ట కుమార్తె చి.ల.సౌ. రిషిత వివాహాన్ని మా బాబాయి గారైన తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి గారు దురదృష్టవశాత్తు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతి చెందడం వలన, వారి సంతాప దినాలను దృష్టిలో ఉంచుకొని వివాహ వేడుకను వాయిదా వేయడం జరిగినది.తదుపరి వివాహ తేదీని త్వరలోనే తెలియజేస్తాము. ఈ మార్పును గమనించగలరని మనవి.

ఇట్లు
తుంబూరు దయాకర్ రెడ్డి

# హత్యా రాజకీయాలు చేయాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదు.....

**-హంతకులు ఎంతటి వారినైనా వదిలేది లేదు**

**-విలేకరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హత్యా రాజకీయాలను ప్రోత్సహించిన చరిత్ర లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు.స్థానిక చింతకాని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నేత సామినేని రామారావును హత్య చేసింది ఎవరైనా శిక్షార్హులేనని తెలిపారు. మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క చేసే అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా మద్దతు లభిస్తోందని అది జీనించుకోలేని సిపిఎం నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులే ఘటనకు పాల్పడ్డారని ఆరోపించడం సరికాదన్నారు. ఎవరేమనుకున్నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భక్తి విక్రమార్క నేతృత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతుంటే అటువంటి నాయకుడు పై అత్యా రాజకీయాలు అంటూ బురదచల్లినట్లు దిగజారుడు మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గంలో గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అత్యా రాజకీయాలను ఆయన గుర్తు చేశారు. తమ పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని ప్రభుత్వంపై తమ



నాయకుడు భట్టి విక్రమార్క పై అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన ఎవరి చరిత్ర ఏమిటో జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పై తప్పుడు కేసులు బనాయించి వారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు వారి స్థాయిని మరచి దిగజారి హత్య రాజకీయాలకు ఉసిగొలుపుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని సామినేని రామారావు హత్యకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు సహకరించాలని అన్నారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఐదు టీములుగా ఏర్పడి హత్యకు సంబంధించిన కారణాలను సేదించే పనిలో ఉన్నారని అంతకులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్ర కూరపాటి కిషోర్ కన్నెబోయిన గోపి మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్లు బందెల నాగార్జున సట్టు వెంకటేశ్వర్లు కాసిం కొప్పుల గోవిందరావు కోపూరి పూర్ణయ్య కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం పాషా మజీద్ సాహెబ్ దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించి..

**విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రేరణ పొందారు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లినవంబర్3) మండల కేంద్రంలోని సోమవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయ కుమారి అధ్యక్షతన వైరా ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్ ,ఇగ్నైట్ ఇన్స్పైర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి మోటివేషనల్ స్పీకర్స్ ని పంపించారు.

శ్రీ సుధాకర్ శ్రీరామ్ రంజిత్ విద్యార్థుల ందరికీ మూడు గంటల పైన అద్భుతమైన మోటివేషన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ చాలా బాగా ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఎన్ ఎస్ ఎస్ పిఓ సుధారాణి, శేషు ప్రసాద్ ,అధ్యాపకులు అద్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.వైరా గౌరవ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

## గాదె పాడు బస్సు సర్వీసును కొనసాగించాలి!

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎం ఎస్ ఎస్.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి ఊటుకూరు ఎర్రబోడు మాణిక్యారం గాదేపాడు టి ఎస్ ఆర్ టి సి బస్ సర్వీస్ బస్ కొనసాగడం లేదు దీనివలన ఈ గ్రామ ప్రజలు మహిళలు స్కూల్ విద్యా ర్థులు కాలేజీ స్టూడెంట్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ ఉచిత బస్ సర్వీసును మహిళా ప్రయాణికులు వినియోగించుకోలేక పోతున్నారు కావున ఆర్టీసీ అధికారులు సకాలంలో స్పందించి ఊట్కూరు గాదేపాడు సర్వీసును తక్షణమే కొనసాగించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వాలీబాల్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గత నెల 17 ,18 వరంగల్లో జరిగిన కాకతీయ అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలో రాణించటం చాలా సంతోషంగా ఉన్నదని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని క్రీడలలో చదువులో విద్యార్థులు రాణించేలా మరిన్ని సదుపాయాలు కల్పించుటకు కృషి చేస్తున్నామని వివరించారు.ఇప్పటికే ఇండోర్ స్టేడియం మినీ స్టేడియం వాలీబాల్ కోర్టుకు అనుమతి లభించిందని క్రీడలు పట్ల తమకు ఎంతో అభిమానం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ చీపు పూర్ణచంద్రరావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబర్ 7న పెన్షనర్లుచలో హైదరాబాద్




**వైరా సూర్య ఆర్సి ః**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణులకు పిలుపునిచ్చారు. సోమవారము అనగా తేదీ 03.11.2025 న ఉదయం స్థానిక పెన్షనర్స్ భవన్లో అధ్యక్షులు చల్లా కృష్ణారావు అధ్యక్షతన జరిగిన వైరా మండల కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 2024 మార్చి నెల నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్స్ కు ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేయడం వలన గత 19 నెలల కాలంలో అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు బలవన్మరణం చెందారు మరికొందరు అనారోగ్యంతో ఆసుపత్రి పాలై వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అయినా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోవడంతో నవంబర్ 7న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద రాష్ట్రంలోని 33 జిల్లాల కమిషనర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. హైకోర్టు తీర్పులు కూడా అమలు చేయకపోవడంతో వేలాదిమంది పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 700 కోట్లను ప్రతి నెల విడుదల చేయాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు పెన్షనర్స్ కు జిపిఎఫ్. గ్రాచుటీ. కమ్యూటేషన్. సరెండర్ లీవ్. జీవిత బీమా ప్రయోజనాలు వెంటనే చెల్లింపుకు చర్యలు చేపట్టకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈనెల 7న జరిగే ధర్నాలు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని రిటైర్డ్ ఉద్యోగులంతా చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి వైరా మండల సలహా దారులు టీవీ కృష్ణయ్య సూరి సహాధ్యక్షులు ఎస్.కె వలిజాన్ ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు ఎన్ పెంటయ్య సహాయ కార్యదర్శులు సిహెచ్ఎస్ వి ప్రసాద్ గారు మండల బాధ్యులు జివి కృష్ణారావు పొన్నం నరసింహారావు కొంగర నాగేశ్వరరావు కేసా పురుషోత్తం రావు ఏ. సాయిబాబు తదితరులు హాజరైనారు.

# తెలంగాణ రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా మధిర

**–డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషితో మూడు మండల పరిషత్ నూతన భవన నిర్మాణాలకు 58 కోట్లు నిధులు మంజూరు..**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గన్ని మోడల్ నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల దీనిలో భాగంగా మధిర ,ఎర్రుపాలెం, బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు.మధిర మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 21 కోట్లు, ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 18.75 కోట్లు,బోనకల్లు మండల పరిషత్ కార్యాలయానికి 18.25 కోట్లు నిధులు మంజూరు చేసారు.ఇప్పటికే మధిర నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం హర్షనీయం.భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# అక్రమంగా మట్టి తోలకాలు...

**– ఖమ్మం రూరల్ మండలంలోని ఆర్కోడ్ రెవెన్యూ పరిధి..**

**–ఇష్టారాజ్యంగా గుత్తేదారులు మట్టి తోలకాలు**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలో అక్రమంగా మట్టి తోలకాలు. ఖమ్మం రూరల్ మండల పరిధి లోని ఆరెకోడు రెవిన్యూ సర్వే నెంబర్ 444 (ప్రభుత్వ భూమి) లొ సోమవారం ఆరంపుల నుండి కాచిరాజు గూడెం ఆర్ అండ్ బి రహదారి కి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు జరుపుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎమ్మార్వో తక్షణమే జిపిఓ ని పంపించారు. విశ్వసనీయ సమాచారంతో మట్టి తోలకాల దగ్గరికి చేరుకున్న సంబంధిత అధికారి రెవెన్యూ జిపిఓ నర్సింగ్ నాయక్ అక్కడ జరుగుతున్న అక్రమ మట్టి గురించి ఎమ్మార్వో కి సమాచారం అందించారు, మరియు ఖమ్మం రూరల్ పోలీస్ సిబ్బంది కూడా వచ్చి విచారించారు. ఎంఆర్ఓ ప్రభుత్వ అనుమతులు తీసుకొని మట్టి తోలకాలు జరపాలని సూచించారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీ.ఎం చింతల.శ్రీనివాస్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి సింగరేణి ఏరియాకు నూతనంగా ఎనికైనా జనరల్ మేనేజర్ చింతల.శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.నూతనంగా ఏర్పాటైన ఏరియాకు తమ సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి స్పందిస్తూ తమ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం జి.ఎం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సింగరేణి ప్రభావిత ప్రజలకు సంస్థ సహాయ సహకారాలు అందించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.ఎంతో పాటు జే.వి.ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద, డి.వైస్.ఎస్.సి రవికుమార్,సంక్షేమ అధికారి దేవదాసు ఉన్నారు.

# మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో..

**– దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్**






**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష బ్లాక్ ప్లవర్ స్పోర్ట్స్ మీట్ దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, షటిల్ మరియు రన్నింగ్ ఆటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ షీల్డ్స్ అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమునకు తమ యొక్క సహాయ సహకారాలు అందించినందుకు గాను దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డా. దరిపల్లి కిరణ్ , కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిరంజీవి మరియు కళాశాల యాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో పలువురు మృతిచెందిన విషయం తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని నామ కోరారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం తక్షణమే అందించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఆరోగ్యంగా , సంతోషంగా జీవించడానికి ఐదు సూత్రాలు

-సమతుల్య ఆహారం , సరైన నిద్ర , పరిశుభ్రత , వ్యాయామం , వినోదం

-అవగాహన సదస్సులో డాక్టర్ కె.వి కృష్ణారావు





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

పుట్టకోట ప్రాథమిక హై స్కూల్ లో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంగా , సంతో షంగా జీవించడానికి ఐదు సూత్రా లు అనే అంశంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతి థిగా ప్రముఖ పిల్లల డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ప్రస్తుతం ఉన్న జనరేషన్లో పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోను వాడుతు న్నారని దీనిని తగ్గించడానికి తల్లి దండ్రులు తగు చర్యలు చేపట్టాలని అలాగే ఆహారం అలవాట్లలో మార్పు తీసుకుని రావాలని సమతుల్య ఆహారం కూరగాయలు , పండ్లు తో పాటు సరైన నిద్ర , పరిశుభ్రత , వ్యాయామం , వినోదం అందించాలని సూచించారు . వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఫౌండర్ గరిడేపల్లి సత్యనారాయణ , ఎస్ జ్యోతి హెడ్మిస్ట్రెస్ , సుజాత బయాలజీ టీచర్ , పద్మావతి సైన్స్ టీచర్ , నాగలక్ష్మి ప్రైమరీ స్కూల్ టీచర్ మరియు విద్యార్థులు , స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

-కామేపల్లి లో అయ్యప్ప మాలదరులకు నిత్య అన్నదానం ప్రారంభం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

అయ్యప్ప దీక్షా స్వాముల తో పాటు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన దైవ భక్తి కలిగి ఉండాలని ఆద్య హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ స్థానిక టీజీబి ఐ మేనేజర్ మనోజ్ గున్న అన్నారు సోమవారం సోమవారం సోమవారం స్థానిక స్థానిక స్థానిక సాయిబాబా మందిరంలో అయ్యప్ప ట్రస్ట్ సేవాసమితి అధ్యక్షులు మెంరు అన్నయ్య గురు స్వామి ఆధ్వర్యంలో దీక్ష స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు సంవత్సరాలుగా నిర్విఘ్నంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అందులో చేప దీక్ష స్వాములకు అన్నదానం ఎంతో మేలని మాలాధారులు వివిధ వ్యాపకాలలో పనిచేసుకుంటూ వారికి సమయానికి బిక్ష అందించటం ఎంతో గొప్ప విషయం అని వారు కొన్ని ఆడారు దీనిని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం సుమారు 150 మందికి పైగా దీక్ష స్వాములు కు అన్నదానం చేశారు అతిథులకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మందిర ట్రస్టు చైర్మన్ ఎర్ర నాగార్జున రావు మండల వైద్యాధికారి చందన హైకోర్టు అడ్వకేట్ తాడేపల్లి వెంకటేశ్వర్లు పుల్లయ్య గురుస్వామి జనార్ధన గురుస్వామి భారతమ్మ ఆరుద్రబ్రహ్మం మురళి వివిధ గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి

-సామినేని రామారావు హత్యపై సమగ్ర విచారణ జరపాలి

-పోలీసులు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

-నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను శిక్షించాలి

-కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని వ్యతిరేకించండి

-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

-సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వైరా పట్టణంలో భారీ నిరసన ర్యాలీ



వైరా సూర్య ఆర్సిఃఎ–

కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించాలని, సామినేని రామారావు హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావును అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకులను, హత్య చేయించిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దల అండదండలు ఉన్నాయనే ధీమాతో, ప్రభుత్వం, పోలీసులు, చట్టాలు, కోర్టులు తమను ఏమీ చేయలేవనే అహంకారంతో కాంగ్రెస్ గుండాలు హత్యా రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. సిపిఐ(ఎం) పార్టీ ఎదుగుదలను ఓర్వలేక రాజకీయ కక్షతో మదిర నియోజకవర్గంలో సంవత్సర కాలంలో కాంగ్రెస్ గుండాలు రెండు రాజకీయ హత్యలు చేసిన ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని ఆయన అన్నారు. హత్య రాజకీయాలతో సిపిఎం పార్టీ ఎదుగుదలను, ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాజకీయ కారణాలతో సామినేని రామారావును కాంగ్రెస్ గుండాలు హత్య చేసి ఐదు రోజులు అవుతున్నా పోలీసులు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. పోలిసులు కనీసం నిందితుల సెల్ ఫోన్స్ కూడా స్వాధీనం చేసుకోలేదని అన్నారు. రామారావు హత్యతో కుటుంబం మొత్తం తీవ్ర బాధలో ఉంటే పోలీసులు విచారణ పేరుతో కుటుంబ సభ్యులను పదేపదే వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు తమకు డిప్యూటీ సీఎం అండ ఉందని, తమను ఎవరు ఏమి చేయలేరని హంతకులే ప్రచారం చేసుకుంటున్నారని, మరోవైపు కాంగ్రెస్ నాయకులు రామారావు హత్యపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం, సహకారంతోనే రామారావును హత్య చేశారని, పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిడీలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, హత్యకు సూత్రధారులు, పాత్రదారులు, వారి వెనుక ఉన్న పేద్దలు ఎవరో బయటపెట్టాలని, పోలీసులు హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమలరావు, నాయకులు గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తీరన్న, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కారుమంచి జయరావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, అనుమోలు రామారావు, షేక్ మజీద్ బి, భుక్యా విజయ, మాడపాటి సుజాత నర్వనేని ఆదిలక్ష్మి, చావ కళావతి, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లికార్జునరావు, షేక్ జమాల్ సాహెబ్, సంక్రాంతి పురుషోత్తమరావు, ఏరువ నిరశింహారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, మాడపాటి రామారావు, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, నల్లమల కోటేశ్వరరావు, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ కాజామియా, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు, గుత్తా వాసు, నూకల వెంకటేశ్వరరావు, వేల్పుల మైఖేల్, పాసంగులపాటి చలపతిరావు, షేక్ అబ్దుల్ రహిమాన్, షేక్ జానిమియా, షేక్.బిలాల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వలన నష్టపోయిరైతులను ఆదుకోవాలి

-ఎకరానికి రైతులకు 30,000 కౌలు రైతులకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలి

-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్ర

-సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కు వినతి.



వైరా సూర్య ఆర్సిఃఎ–

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న పంటలను సర్వే జరిపి ఎకరానికి రైతులకు 30,000, కౌలు రైతులకు 50,000 నష్టపరిహారం అందించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ వైరా తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తూఫాన్ వలన వరి కోత సమయంలో క్రింద పడి మొలకలు వచ్చాయని, కొన్ని పంటలు ఎందుకు పనికి రాకుండా పోయాయని అన్నారు. వరి, పత్తి, కూరగాయలు, ఆకుకూరలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి ముందస్తుగా కౌలు చెల్లించి పంటలు పండించారని, పంట చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావం వల్ల రైతులను తీవ్రంగా నష్టపోయారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెనబ్బతిన్న అన్ని పంటలను సర్వే చేసి ఎకరానికి రైతులకు రూ" 30,000 కౌలు రైతులకు రూ" 50000 చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో పంట ముప్పై మూడు శాతం దెబ్బతింటేనే నష్టపరిహారం అందించే నిబంధనలు సడలించాలని, సిసిఐ కొనుగోలు నిబంధనలు సడలించి రంగు మారిన పత్తిని, ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమలరావు, నాయకులు గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తీరన్న, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కారుమంచి జయరావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, అనుమోలు రామారావు, షేక్ మజీద్ బి, మాడపాటి సుజాత, నర్వనేని ఆదిలక్ష్మి, చావ కళావతి, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లిక ార్జునరావు, షేక్ జమాల్ సాహెబ్, సంక్రాంతి పురుషోత్తమరావు, ఏరువ నిరశింహారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, మాడ పాటి రామారావు, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, నల్లమల కోటేశ్వరరావు, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ కాజామియా, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు, గుత్తా వాసు, నూకల వెంకటేశ్వరరావు, వేల్పుల మైఖేల్, పాసంగులపాటి చలపతిరావు, షేక్ అబ్దుల్ రహిమాన్, షేక్ జానిమియా, షేక్.బిలాల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మంగళవారం 04 నవంబర్ 2025

# నైపుణ్యమే భవిష్యత్తు.. వివేకానంద ఇన్స్టిట్యూట్‌లో కొత్త టైలరింగ్ బ్యాచ్ ప్రారంభం



**-నిరుద్యోగ మహిళలకు ఉపాధి దిశగా నూతన అవకాశాలు**

**-ఫౌండర్ డైరెక్టర్ దేవకీ వాసుదేవ రావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

నిరుద్యోగ మహిళలకు ఉపాధి మార్గం చూపించే దిశగా వివేకానంద ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విహె)ఖమ్మంలో కొత్త టైలరింగ్ నైపుణ్య శిక్షణ బ్యాచ్ ప్రారంభమైంది. ఫౌండర్ డైరెక్టర్ దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో, సెక్రటరీ గన్నవరపు చంద్రశేఖర్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణలో 25 మంది మహిళలు పాల్గొంటున్నారు. 45 రోజులపాటు సాగే ఈ కోర్సులో ఆధునిక టైలరింగ్ పద్ధతులు, కుట్టు నైపుణ్యాలు, దుస్తుల డిజైన్ పద్ధతులు, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించ బడుతుంది. ఈ శిక్షణ పూర్తిచేసిన మహిళలు స్వతంత్రంగా బొటిక్‌లు ప్రారంభించ గలరు లేదా గార్మెంట్స్ రంగంలో ఉద్యోగావకాశాలను పొందవచ్చును. సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ 2012లో ప్రారంభమైన (విహే)ఇప్పటి వరకు 15 వేలు పైచిలుకు యువతకు నైపుణ్య శిక్షణ అందించి, అనేక రంగాల్లో ఉపాధి కల్పించింది. నైపుణ్య శిక్షణ ఉద్యోగానికి మాత్రమే కాకుండా, స్వయం ఉపాధి కోసం కూడా జీవనాధారంగా వుంటుంది.కాబట్టి యువత, మహిళలు ఇలాంటి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి. రామిరెడ్డి, చైతన్య కోషోర్, బన్సీలాల్, అశోక్, శిక్షణ నిర్వాహకురాలు ఉపేంద్రమ్మ మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# వన్ ఆర్ ఐ పై సిపిఐ పార్టీ నాయకులు ఫిర్యాదు

**-ధ్రువీకరణ పత్రాల మంజూరు పై ఆర్ ఐ పై ఫిర్యాదు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబరు 3 :**

మండల పరిధిలోని పలు గ్రామాలలో విద్యార్థులకు సంబంధించి పలురకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు మరణ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ ,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కులము, ఆదాయము, నూతన రేషన్ కార్డులు తదితర పత్రాలు, మంజూరులో ఆర్ ఐ ఉమామహేశ్వరరావు జాప్యం, నిర్లక్ష్యం చేస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు బొగ్గుల వెంకటరెడ్డి తో పాటు మరికొందరు సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల దారుల వద్ద నుంచి మ్యామ్యాలు చేస్తున్నట్లు ఫైలు కో ధర సంతకానికి కో రేటు గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని వ్యవహరిస్తున్నట్లు వారు తాసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దరఖాస్తులు చేసిన వాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నెలలు తరబడి ధృవీకరణ పత్రాలు ఆలస్యం చేస్తున్నట్లు వారు ఫిర్యాదు చేశారు. ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తుదా



రునికి పరిశీలనకు నెలలు తరబడి పడుతుందని దీనికిగాను విద్యార్థులు వారి తల్లిదండ్రులు దరఖాస్తుదారులు రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నట్లు అతనిపై చర్యలు తీసుకోవాలని వారు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తాసిల్దారును వివరణ కోరగా ఆర్ ఐ వన్ పది నెలల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని అతనిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమవుతున్నట్లుపులి సాంబశివుడు తెలిపారు.

# భారత మహిళ క్రికెట్ జట్టుకు తొలి వన్డే ప్రపంచ కప్ విజయం

**- మాజీ ఎంపీ నామ అభినందనలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారత మహిళ క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి సారిగా గెలిచి భారత క్రీడా చరిత్రలో సువర్ణాక్షరా లతో లిఖించారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత మహిళ క్రికెట్ జట్టుకు నామ హృదయపూర్వక అభినం దనలు తెలిపారు. మహిళలు క్రీడా రంగంలో చూపుతున్న ప్రతిభ దేశానికి గర్వకారణమని, ఈ విజయం భారత మహిళా శక్తి స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ కప్ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిన మహిళా జట్టు ధైర్యంగా చివరి దాకా పోరాడారని కొనియాడారు. సెమీస్ లో ఆస్ట్రేలియా పైన రికార్డు రన్స్ ఛేదన చేసి వారిని ఓడించటంతో పాటు, ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా పై జట్టులోని ప్రతీ ఒక్కరు సమిష్టిగా రాణించి ఘన విజయం సాధించినందుకు దేశ ప్రజలంతా గర్వపడుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అంతర్జాతీయ వేదికపై భారత్ జెండాను ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, కోచ్, మేనేజ్‌మెంట్, సపోర్ట్ స్టాఫ్ అందరికీ కూడా ఆయన అభినందనలు తెలిపారు.

# అండర్ 17 బాలికల క్రీడలు ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీజ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

69వ ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ క్రీడలో కొణిజర్ల మండలం లోని తనికెళ్ళ సెంట్ అలోసియస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రీడలను అదనపు కలెక్టర్ పి శ్రీజ సోమవారం ప్రారంభించారు. ఖమ్మం జిల్లా సాయి అండర్ 17 బాలికల కబడ్డీ క్రీడలలో పాల్గొనే 22 టీం లు పాల్గొంటున్నట్టు పరివేక్షణ ఖమ్మం జిల్లా ఎస్ ఎఫ్ జాయింట్ సెక్రెటరీ వై చిన్ని కె ఆదర్శ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఏసీఎల్ బి పి శ్రీజ ట్రాస్ వేసి ఆటలను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలనేది మానసిక ఉల్లాసంతో పాటు తెలియని ఎనర్జీని కూడా ఇస్తుందని విద్య తో పాటు ఆటలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. క్రీడాపోటీలను స్నేహభావంతో ఆడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ కార్యదర్శి యాస రామారావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ కే రంజాన్, సెంట్ ఆలోసియస్ కస్పాండెట్ జూలి తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన వ్యవసాయ కూలి

**-ఖమ్మం ఆసుపత్రికి తరలింపు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 3) మండలంలోని గేట్టు లపల్లి గ్రావ ౦ములో వ్యవసాయ పనులకు వెళ్ళిన కూలి పాము కాటుకు గురైన ఘ టన కారేపల్లి మం డలం గేటుకారేపల్లిలో సోమ వారం చోటుచేసుకుంది. కారే పల్లి భరత్‌నగర్‌కు చెందిన మైప స్వరూప గేటుకారేపల్లికి చెందిన రైతు పత్తిచేనులో పత్తి తీయటానికి కూలికి వెళ్ళింది. పత్తి తీస్తుండగా చేనులో ప్రమాదావశాత్తు రక్తపింజర పాముపై కాలు వేయటంతో అది కాటు వేసింది. దీంతో బాధితులు కేకలు వేయటంతో ఆమెను కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్3) లారీ సడన్ బ్రెక్ వేయటంతో దాని వెనక వస్తున్న మోటర్ సైకిల్ అదుపుతప్పి దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తు గాయపడిన ఘటన సోమవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం వద్ద చోటుచేసుకుంది. గోవింద్‌తండాకు చెందిన బర్మావత్ వినయ్, బర్మావత్ విఘ్నేశ్వరి లు ఇల్లందు నుండి స్వంత గ్రామం గోవింద్‌తండాకు వస్తున్నారు. ఈక్రమంలో అప్పాయిగూడెం వద్ద ముందు లారీ వెనకు ఈ ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ వెళు _ండాగా లారీ డ్రైవర్ సడన్ బ్రెక్ వేశాడు. దీంతో వెనక ఉన్న మోటర్ సైకిల్ అదుపుతప్ప క్రింద పడిరది. దీంతో విఘ్నేశ్వరి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను ఖమ్మం అసుపత్రికి తరలించారు.

# తుంబూరు తిరుమలరెడ్డి గారిని కలసి పరామర్శించిన నాయకులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చిన్నాన్న తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి రెండు రోజుల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి స్వగృహమైన సత్తుపల్లి నారాయణపురం వెళ్లి వారి. కుమారుడైన తుంబూరు తిరుమలరెడ్డి గారిని కలసి పరామర్శించి ఉమామహేశ్వర రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తిరుమలయపాలెం మండలం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 04 నవంబర్ 2025

# సామినేని హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి...సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వర్గ సమావేశం నండ్ర ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... 74 ఏళ్ల వయసు ఉన్న సామినేని రామారావును కాంగ్రెస్ గుండాలు హత్య చేయడం దుర్మార్గమన్నారు. పాతర్లపాడు గ్రామంలో సీపీఎం పార్టీకి పూర్వవైభం వస్తుందని,తమకు సర్పంచ్ గెలిచే అవకాశాలు లేవని కాంగ్రెస్ భావించి సీనియర్ నాయకుడిని హత్యగావించడం దుర్మార్గమన్నారు.డిప్యూటీ సీఎం భట్టి నైతిక బాధ్యత వహించి తన ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్యకు నిరసనగా నేడు ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీకి మండలంలోని సీపీఎం శ్రేణులు,అభ్యుదయవాదులు, మానవతావాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని



కోరారు.ఈ సమావేశంలో పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెరుమాళ్ళపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**కామంచికల్‌లో నిరసన....**

సామినేని రామారావు హత్యను ఖండిస్తూ కామంచికల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. సామినేని రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,చెరుకూరి రామకృష్ణ,అనంతనేని వీరయ్య,హనుమంతు శేషగిరి,చెరుకూరి వెంకట నరసయ్య,కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎంపీడీవో.యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో.యం.యర్రయ్య సూచించారు.మండలం లోని రాజేశ్వరపురం లో సోమవారం పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారులను ప్రవేట్ పాఠశాలలకు పంపించకుండా...ఫ్రీ ప్రైమరీ పాఠశాలలకు పంపించేలా తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు. చిన్నారుల ప్రాథమిక స్థాయి నుంచే విద్య పఠనం పెంచేలా స్కూల్స్ ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్య కు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ అనేక మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సామూహిక సత్యనారాయణ ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు,దీపోత్సవముల కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారము దేవాలయము నందు ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించటం జరిగినది.ఇట్టి ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము నందు గ్రామంలోని భక్తులతో పాటు,దేవాలయము చుట్టుపక్కల గ్రామముల నుండి 87 మంది జంటలు సత్యనారాయణ స్వామి వ్రతంలలో పాల్గొన్నారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటుగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు . ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు కార్తీక మాసంలోని నాలుగు సోమవారములు,రెండు ఏకాదశు లు, పౌర్ణమి రోజు నిర్వహించబడతాయని, కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దేవాలయములోని శ్రీవారి కోనేరు వద్ద కార్తీక దీపోత్సవం మరియు గంగా హారతి విశేషముగా నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, విజయకృష్ణ,సాయి అభిలాష్ శర్మ, ముఖ్యఅర్చుకులు ఎం వెంకటరమణ, ఎం.రఘురామకృష్ణ, అర్చకులు కాసులనాటి రామకృష్ణ శాస్త్రి, మురళీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ తదితర అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# సింథటిక్ ట్రాక్ 9 కోట్ల నిధులపై విచారణ జరిపించాలి

## – డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారుల కోసం తలపెట్టిన సింథటిక్ ట్రాక్ కోసం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 9 కోట్లు విడుదల చేసిన నిధుల పనులపై సమగ్ర విచారణ జరిపించాలని cpm పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు. సోమవారం cpm పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ బృందం పటేల్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమైన నగరాల్లో భాగంగా ప్రభుత్వ నిధులతో క్రీడాకారులకు తగిన నైపుణ్యం పెరగటానికి నిధులు విడుదల చేశారని దానిలో భాగంగా ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ కోసం తొమ్మిది కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. ట్రాక్ నిర్మాణ పనులు కోసం నిధులు ఇంత పెద్ద ఎత్తున విడుదల చేసినా ట్రాక్ పనులు నత్తనడకన సాగుతున్నాయి అని విమర్శించారు. ట్రాక్ పనులు కోసం ఖర్చు తక్కువగా వుంటుంది అని అధికారులకు తెలిసినా నిధులు అధికంగా విడుదల కావడం పైగా నత్తనడకన పనులు కొనసాగటంపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో కూడా రెండు కోట్లతో చేపట్టిన పనుల్లో దుర్వినియోగం జరిగింది అని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పటేల్ స్టేడియం ట్రాక్ నిధులపై, జరిగిన పనులపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. కమిషనర్, మేయర్, అధికారులు జరుగుతున్న పనుల నాణ్యతపై దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు SK మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య, యర్రా రంజిత్ , జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, పోతురాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు



## -ప్రయాణికులకు నరకం చూపిస్తున్న ప్రధాన మార్గాలు

## -దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జాతీయ రహదారి-563 ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఆచితూచి ప్రయాణం చేసినప్పటికీ ఆపదలు తప్పట్లేదు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతూన.అధికారుల్లో ఏ మాత్రం చలనం లేకపోవటంపై స్థానికులు భగ్గుమంటున్నారు. నిర్వహణ లోపం కారణంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు నిత్యకృత్యమైన తీరుపై సూర్య కథనం. అధ్వానంగా మారిన రహదారులపై ప్రజలు అవస్థలు పడుతూ ప్రయాణించాల్సి వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు దాటినా అధ్వానంగా



మారిన రోడ్ల గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. ఇప్పటికే ఉన్న గుంతలు వర్షాలతో మరింత ప్రమాదకరంగా మారి వాహనదారులకు నరకం చూపిస్తున్నాయి. ఖమ్మం నుండి వరంగల్ వెళ్లే జాతీయ రహదారిపై తిరుమలాయపాలెం నుండి దమ్మాయిగూడెం మార్గంలో "ఇక్కడ రోజులో కనీసం ఒక ప్రమాదమైనా జరుగుతుంది. ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ఈ రోడ్డు పైకి రావాల్సి వస్తుంది. పశువులు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయి. రోడ్డు ప్రమాదంలో ఇంత మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్న ప్రభుత్వం మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డు టాక్స్? అంటూ ప్రజల దగ్గర సొమ్ము తీసుకుంటున్నారు కానీ రోడ్డు మాత్రం మరమ్మతు చేయడం లేదు. మూల సూచికలు ఏర్పాటు చేసి.. గుంతలు పూడ్చితే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది." - స్థానికులు ఆందోళన చెందుతున్నారు

విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ రూరల్, భద్రాచలం టౌన్, మణుగూరు రూరల్, చంద్రుగొండ
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 04, నవంబర్ 2025

# ఎన్ని ట్రైలర్లు వేసినా...
# క్లైమాక్స్ మాదే

- డిఎంఎఫ్ టి రూ 100 కోట్ల నిధులు ఎటు పోతున్నాయ్
- ప్రజల తరపున ప్రశ్నిస్తే దాడులా..??
- బిఆర్ఎస్ పార్టీనే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా





2 లో..

మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ భవన్ పై ఆదివారం జరిగిన దాడి తనను బదనాం చేసేందుకు కుట్ర అని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిలా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.

## నిన్నటి ఘటన
# ట్రైలర్ మాత్రమే

- కార్యకర్తల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం
- ఇందిరమ్మ భవన్‌ను ఆక్రమిస్తే పార్టీ శ్రేణులు ఊరుకోరు
- విలేకరులతో ఎమ్మెల్యే పాయం



2 లో..

మణుగూరుఆర్సి,సూర్య (మేజర్‌న్యూస్)- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి కట్టించుకున్న ఇందిరమ్మ భవన్ ను ఆక్రమిస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. సోమవారం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆదివారం తెలంగాణ భవన్‌గా ఉన్న ఇందిరమ్మ భవన్ ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక

- విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ కార్యక్రమం





2 లో..

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు (ఎంబీబీఎస్) వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో
# హైటెక్ వ్యభిచారం

- వాట్సాప్ వేదికగా బేరసారాలు
- చాపకింద నీరులా విస్తరిస్తున్న దందా





2 లో..

అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) అశ్వారావుపేట పట్టణంలో హైటెక్ వ్యభిచారం విస్తరిస్తున్నట్లు సమాచారం. సోషల్ మీడియా వేదికగా చాపకింద నీరులా దందా సాగుతుండటం స్థానికులను కలవరపెడుతోంది.

# నిన్నటి ఘటన ట్రైలర్ మాత్రమే



.శాంతియుతంగా వెళ్లి స్వాధీనం చేసుకునే క్రమంలో గల్లాలు పట్టుకుని దూషించడంతో ఎదురుదాడి చేయడం జరిగిందన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం స్థలం ఇచ్చిన పిళ్ళారి శెట్టి హరిబాబు మాట్లాడుతూ 1985-86లోనే ప్రస్తుతం ఉన్న తెలంగాణ భవన్ ఉన్న స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2009లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం భూమిపూజ చేశారని,2010లో నిర్మాణం జరిగిందని తెలిపారు. 2011 నుండి 2019 వరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతోనే ఇంటి పన్ను ఉందన్నారు.2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన రేగాకాంతారావు కొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి ఇందిరమ్మ భవన్‌ను తెలంగాణ భవన్‌గా మార్చారన్నారు. ఇందిరమ్మ భవన్ కోసం ఇప్పటి మంత్రులుగా భట్టి విక్రమార్క, సీతక్క, ఎంపీ బలరాంనాయక్ ,అప్పటి డీసీసీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వరరావులు వస్తే బారికేడ్లు అడ్డంగా పెట్టి అడ్డుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. చందా హరికృష్ణ పేరు మీద ఉన్న ప్రస్తుత భవనం హరికృష్ణ తనకు అమ్మాడని తన దగ్గర లింకు డాక్యుమెంట్స్ కూడా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఇక తాను ఊరుకోనని హెచ్చరించారు.

**–ఆ భవనం కాంగ్రెస్ పార్టీదే...పొదెం వీరయ్య**

ఎప్పుడూ ఆ భవనం కాంగ్రెస్ పార్టీదేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు.ఆదివారం ఇందిరమ్మ భవన్ ను తిరిగి స్వాధీనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ముందుగా అభినందించారు.సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, లీగల్ అడ్వైజర్ సతీష్,మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మండల, పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, కూరపాటి సౌజన్య, మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ని ట్రైలర్లు వేసినా.. క్లైమాక్స్ మాదే



ఎన్ని ట్రైలర్లు వేసినా క్లైమాక్స్ మాత్రం తమదేనని ధీమా వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంస్కృతిని గురించి చర్చించుకుంటున్నారని విమర్శించారు. డిఎంఎఫ్టి రూ 100 కోట్ల నిధులు ఎక్కడకు పోతున్నాయో చెప్పాలని డిమాండ్ చేసారు. భద్రాద్రి జిల్లాలోని రోడ్ల గురించే డిజిటల్ క్యాంపెనింగ్ మొదలు పెడితేనే దాడులు చేస్తే..ఇంకా ముందున్నది కథ అంతా అన్నారు.ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇద్దరు మంత్రుల క్యాడర్ మాత్రమే వచ్చిందన్నారు.జిల్లాలో రహదారులు మరమ్మత్తులు చేసేంతవరకు నిద్రపోను అన్నారు. ఇందిరమ్మ భవన్ కు సంభందించిన పత్రాలు ఉంటే ప్రభుత్వం మీదే కదా ఎందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోకుండా దాడులకు పాల్పడుతున్నారని రేగా ప్రశ్నించారు. అధికారులతో వచ్చి స్వాధీనం చేసుకోవచ్చుకదా అన్నారు. ప్రజలను ఎందుకు భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కాగితాలు మాదగ్గర ఉన్నాయి. ఎవరి దగ్గరో మేము కొనలేదు పట్టాదారుని దగ్గర కొనుగోలు చేశామన్నారు. పార్టీ కార్యాలయాన్ని విడిచిపెట్టమని ఎన్ని సంవత్సరాలైన పోరాడతామన్నారు. బిఆర్ఎస్ పార్టీనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్,పోశం నరసింహారావు, ముత్యంబాబు, ఎడ్ల శ్రీను, యాదగిరి గౌడ్, నూకారపు రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో హైటెక్ వ్యభిచారం



**–వాట్సాప్ వేదికగా హైటెక్ బేరసారాలు**

సోషల్ మీడియా, ముఖ్యంగా వాట్సాప్ ద్వారా వ్యభిచారం బేరసారాలు జరుగుతున్నాయని సమాచారం. యువతుల ఫోటోలు, వివరాలు ముందుగానే విటులకు వాట్సాప్ ద్వారా పంపించి, నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా వ్యవహారం కొనసాగుతోందట. తరువాత గూగుల్ లోకేషన్ షేర్ చేసుకుని, వారిని గృహాలకు రప్పించుకుంటూ గుట్టుగా వ్యభిచారం జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**–వివిధ నగరాల నుంచి యువతులు**

సూర్యాపేట, కొత్తగూడెం, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, గుంటూరు వంటి ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం. ఒక్కసారికి వెయ్యి నుంచి రెండు వేల వరకు, రాత్రివేళ ఐదు వేల నుంచి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఆ మొత్తంలో సగం వ్యభిచార గృహ యజమానులు, మధ్యవర్తులు దోచుకుంటున్నట్లు తెలుస్తోంది.

**–గుట్టుగా కార్యకలాపాలు**

అశ్వారావుపేట పట్టణంలో ఈ దందా నిశ్శబ్దంగా సాగుతోందట. అద్దె గృహాలలో, కొన్ని లాడ్జిలలోనూ వ్యభిచారం జరుగుతోందని సమాచారం. వాట్సాప్ ద్వారా మాత్రమే సమాచార మార్పిడి జరగడంతో పోలీసులు కూడా గుర్తించడంలో ఇబ్బంది పడుతున్నారు.

**– పోలీసుల దృష్టి అవసరం**

సామాజిక విలువలను దెబ్బతీసే ఈ దందాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వ్యభిచారం నిర్వహిస్తున్న వారిపై, వాట్సాప్ ద్వారా దందాకు తోడ్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు.వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి.ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య




నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 04, నవంబర్ 2025

# కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం



**– మిరియాల రంగయ్యా**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)– కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా పేర్కొన్నారు. సోమవారం శేషగిరిభవన్ లో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో రంగయ్యా మాట్లాడుతూ పెండింగ్‌లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలన్నారు. అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రీజియన్‌లో ఉన్న వికే కోల్‌మైన్‌లో సింగరేణి కార్మికులచే తియ్యాలి అని తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సిఅండ్ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ 6న అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ వద్ద నిరసన కార్యక్రమలు, 8న జీఎం కార్యాలయాల వద్ద భారీ ధర్నాలు కార్యక్రమాలు విజయవంతం చెయ్యాలని కార్మికులను కోరారు. అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజలస్థలంతో పాటు రూ 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగులు కల్పించాలని, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150మాస్టర్లు చెయ్యాలని నిబంధన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన దగ్గరనుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించం అని రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కావున కార్మికులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, హుమాయూన్, లక్ష్మీనారాయణ, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికు సమస్యలు పరిష్కరించకుంటే దశల వారి పోరాటాలు

**- ఈనెల 6,8 తేదీల్లో గనులు, డిపార్ట్మెంట్లు, జీఎం ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాలు**
**- ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లువెల్లడి.**




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్‌లలో యాజమాన్యం అంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే దశల వారీగా పోరాటాలు నిర్వహించడం, కాకపోతే సమ్మెకైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్‌లు పేర్కొన్నారు. విఠల్ రావు భవన్లో ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కె సారయ్య, నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యం తోనే కార్మికులకు సంబంధించిన ప్రకటనలు చేసేవారని ఆయన అన్నారు. 2023లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యూనియన్ పెట్టిన కార్మికుల సమస్యల్లో కొన్ని యాజమాన్యం పరిష్కరించినప్పటికినీ, అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. ముఖ్యంగా కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కోల్ ఇండియా మాదిరిగానే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తే యాజమాన్యం లాభాల్లో వాటా కోల్ ఇండియాలో లేదు ఇక్కడ ఇస్తున్నామని ఇవ్వకుండా దాటవేత ధోరణిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉందని, తొమ్మిది నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. చాలా మంది అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్నారని, మెడికల్ ఇన్వాలిడేషన్ ఐతే వారి పిల్లలకు ఉద్యోగాల పెట్టించేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ ఫిట్ ఐన దాదాపు 300పై చిలుకు డిపెండెంట్‌లకు ఉద్యోగ నియామక పత్రాలు ఏండ్లు గడిచినా ఇంత వరకు ఇవ్వలేదని, ఇవ్వాలని అడుగుతె రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పిస్తామని అంటూ నాన్చివేత ధోరణిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే వారికి నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వికె కోల్ మైన్, జేకే ఎక్స్‌టెన్షన్ ఓసిలను పర్మనెంట్ ఉద్యోగుల తోనే నడపాలని, అదేవిధంగా మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్‌లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలని, డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్‌ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్‌ల సాధన కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో మెమోరాండాలు నిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 8న జీఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లను కలవడం జరుగుతుందని, సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 6,8న జరిగే ధర్నా, నిరసనలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానొత్ బాలాజీ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, వీరస్వామి, యుగేందర్, రంజిత్ కుమార్, దాట్ల శ్రీకాంత్, సురేష్, తిరుపతి, బట్టు రవి, మంచాల వేంకటేశ్వర్లు, వడ్లశ్రీనివాస్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెనా వందేళ్ల ఉత్సావాలను జరపండి

**-డిసెంబర్ 26న ఖమ్మంలో ఉత్సావాల ముగింపు బహిరంగసభ**
**-మండల, పట్టణ కేంద్రాల్లో సిపిఐ వందేళ్ల పైలాన్లు నిర్మించాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



చుంచుపల్లి,సూర్య (మేజర్న్యూస్)– ప్రతి గ్రామంలో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా నిర్వహించి నవభారత నిర్మాణంలో సిపిఐ నిర్వహించిన పాత్ర, ప్రజాసంక్షేమంకోసం చేసిన సుదీర్ఘపోరాటాల చరిత్రను వివరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలపరిధిలోని రుద్రంపూర్, పెనగడప గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాసెంటర్లలో జరిగిన సమావేశాల్లో సాబీర్ పాషా ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రానికి పూర్వమే కాన్పూర్లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రంకోసం అలుపెరగని పోరాటాలు చేసిందని, స్వతంత్రం అనంతరం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, హక్కులపై పోరాడిందని, పాలకులకు పలుసూచనలు చేసిందన్నారు. అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసి పార్టీ ఒక్క కమ్యూనిస్టు పార్టీనేనని, ప్రజలకు నాటి నుంచి నేటివరకు అందిస్తున్న ఫలితంగానే భారతీయ రాజకీయ చరిత్రలో సుదీర్ఘంగా మనగలిగిన పార్టీగా సిపిఐ ఉందన్నారు. ఈ ఏడాది 26న వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మంనగరంలో జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి లక్షమందిని తరలించే లక్ష్యంతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సావాల జయప్రదానికి అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరాస్వామి, మండల నాయకులు నీడలా సుధాకర్, వెంకన్న, పుల్లయ్య, కట్టా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటిల్లో జిల్లాకి కాంస్య పతకం

**-అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే**



చుంచుపల్లి, సూర్య(మేజర్న్యూస్)– తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1,2వ తారీకులలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ కాంపిటీషన్‌లో మాస్టర్స్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం వాసి బండారి నాగేశ్వరావు కాంస్య పతకం సాధించడం జరిగింది. నాగేశ్వరావుని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేసారు.

# ప్రజలు సుఖశాంతులతో జీవించాలి అజ్మీర్‌లో నయీామ్ ఖురేషి ప్రార్ధనలు




కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)– ఖమ్మంకు చెందిన ప్రముఖ వ్యాపారులు డా. షేక్ ఖలీల్, డా. షేక్ ఖాదర్, షేక్ వసీం,ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాలో ఆదివారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీామ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో విరజిల్లాలని నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఖాజా గరీబ్ నవాజ్ దర్గా దర్శింకోవడం సంతోష దయాకమని వెయ్యి మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేసిన డా. ఖలీల్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో షైక్ రహ్మతుల్లాహి, రోహన్ పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం... ఇదిగో సాక్ష్యం

**-ప్రజల సొమ్ముతో రియల్ ఎస్టేట్ లకు రోడ్లు**
**-నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి**
**-సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్య వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు....**



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రజాధనాన్ని వృధా చేస్తూ జనావాసాలు లేని చోట సిసి రోడ్లను నిర్మిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే ప్రభుత్వ అధికారుల తీరుని ఎండగట్టడమే కాకుండా నిధుల దుర్వినియోగాన్ని సిపిఐఎం సాక్షాలతో రుజువుచేస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి స్పష్టం చేశారు. గత నెలలో సిపిఐఎం చేపట్టిన పాదయాత్రలో పాదయాత్రలో వెలికి తీసిన విధుల దుర్వినియోగంపై గత నెల 31 తారీఖున గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన ఆందోళన సందర్భంగా గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగంపై సిపిఎం చేసిన ఆరోపణలను రుజువు చేస్తూ ఆదివారం అశోక్ నగర్ కొత్త కాలనీ ఇండస్ట్రీ ఏరియాలో కనీస నివాస గృహాలు కాదు కదా కనీసం ప్రజలు సంచరించని ప్రాంతంలో సుమారు 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రితం ఏర్పడ్డ కొత్త కాలనీలో అనేక వీధులలో సిసి రోడ్లు కాదు కదా సైడ్ రైలు కూడా లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల నివాస ప్రాంతంలో అభివృద్ధి చేయకుండా ఎవరి స్వార్థం ప్రయోజనాల కోసం జామాయిల్ తోటలో సిమెంట్ రోడ్డు నిర్మించారో ప్రభుత్వ అధికారులు చెప్పాలని అన్నారు. ప్రజల అవసరాల కోసం అభివృద్ధి జరగాలి తప్ప రాజకీయ నాయకుల వ్యాపారాల కోసం ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తుంటే సిపిఐఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

-నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి......!

**-సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు**

జనావా అసలు లేనిచోట సిసి రోడ్ల నిర్మిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటంపై విచారణ చేపట్టాలని సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డిమాండ్ చేశారు.సిపిఎం చేపట్టిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూనిధుల దుర్వినియోగంపై పంచాయతీ ఈవోని ప్రశ్నిస్తే తమకు సంబంధం లేదని ఎంపీ ఎమ్మెల్యే గ్రాంట్‌ల నుండి నిర్మించిన రోడ్లన్నీ చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఏ ప్రజాప్రతినిధి నిధులైన తీర్మానం చేయాల్సింది గ్రామపంచాయతీ అధికారులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై స్పందించని ప్రభుత్వ అధికారులు ప్రజల సొమ్ముతో రాజకీయ నాయకులకు లబ్ధి చేకూర్చే పనులు చేయటం ఏమిటని అన్నారు. పట్టణంలోని శాంతినగర్ శివారు ప్రాంతంలో జన సంచారం లేని చోట పది లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మించారని కొత్త కాలనీ జామాలి తోటలో కూడా రూ 20 లక్షల నిధుల దుర్వినియోగం జరిగిందని వీటిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, కుంజా శ్రీను , నకిరేకంటి నాగరాజు, ఎస్.అజయ్ కుమార్, కోరాడశ్రీనివాస్, శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ, చెన్నూరి వెంకటరమణ, ఎర్రం శెట్టి పూర్ణిమ, నాయకులు దారిశెట్టి సతీష్ బాబు, కర్నాటి రామాంజనేయులు, అన్నం వెంకట్, రవీంద్ర,కళావతి హైమావతి, సరోజినీ, జానకమ్మ, రమణ,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బారులో ప్రభుత్వ ఉద్యోగుల దరఖాస్తులు తిరస్కరించబడుతాయి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు తిసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల చేసుకున్న దరఖాస్తులు తిరస్కరించబడుతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు ,మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో జీవనోపాధికి శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర గిరి జల విద్యుత్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ వేణు, డిటిఆర్ఓఎఫ్ ఆర్ లక్ష్మినారాయణ,మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయి,ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జేడీఎం హరికృష్ణ, డిటి ఎల్‌టిఆర్ నాగేశ్వరరావు, ఇతర శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట బాటలో ప్రయాణించిన కలెక్టర్ కి కృతజ్ఞతలు

**–సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– రేగళ్ల,మర్కోడు గుట్ట బాటలపై దట్టమైన అటవీ ప్రాంతం అభయారణ్యం మీదుగా అధ్వానంగా మారిన రహదారిలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం కలెక్టర్ స్థాయిలో ఎంతో శ్రమ చేసుకొని ప్రయాణికుల కష్టాలు తెలుసుకునేందుకు వాగులు వంకలు దాటుకుంటూ మార్గ గుండాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకుంటూ ప్రయాణం చేసినందుకు వారికి వారే సాటి అని సిపిఐ పార్టీ ఆళ్లపల్లి మండల కమిటీ తరపున సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య సోమవారం ఓ ప్రకటనలో కలెక్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దానికోసం వారి వంతు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే తను రహదారి తాత్కాలిక మరమ్మత్తుల కొరకు పనులు పునర్ధించడానికి ఎస్టిమేషన్ వేయాలని అధికారులను ఆదేశించారని తెలిసిందని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందటం విచారకరం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆర్టీసీ బస్సు–టిప్పర్ లారీ ప్రమాదం పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో విస్మయం వ్యక్తం చేశారు. కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం మర్వక ముందే మరో తీవ్ర దుర్ఘటన 19 కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిందన్నారు. మృతి చెందిన వారికీ సంతాపం తెలుపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యూవతిలు మృతి చెందడం చాలా బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటంబాలను ఆదుకోవాలని ఇటువంటి విషాదకరమైన ఘటనలు జరగకుండ ప్రభుత్వాలు తగిన కఠిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు.

## గిరిజన విద్యాలయాల్లో ఉద్యోగాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ఆర్‌సి సూర్య( మేజర్ న్యూస్)– తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలల్లో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టులు (పొరుగు సేవలు)ల నియమాక భర్తీకి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితను ఖమ్మం రీజియన్ కార్యాలయం, ఐటీడీఏ ఆర్సిఓ గురుకులం కార్యాలయంలో అందుబాటులో కలదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరము నకు ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలలో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ (పొరుగు సేవలు)ల ఖాళీల నియామకం కొరకు 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 5 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించటం జరిగినదనీ తెలిపారు.వాటి సంబందిత తాత్కాలిక మెరిట్ జాబితాను ఈనెల 4వ తేదీ నుండి 6 వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం. ఐటిడిఏ భద్రాచలం వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉండుననీ ఆయన అన్నారు. కావున ధరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లైతే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మంరీజియన్ వారి కార్యలయం వద్ద కార్యాలయ పనివేళలో మాత్రమే సమర్పించగలరనీ, దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని కోరుచూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.



# అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా

**-ఇదేనా ప్రజా పాలన**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాస్కర్**



గుండాల, సూర్య (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధ్వాన పరిస్థితులపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాలుగా వ్యవహరించి భౌతిక దాడులకు దిగటం ఎంతవరకు సరైనదని గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు డిజిటల్ మీడియా ద్వారా రహదారుల పరిస్థితి పై ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగుతూ మణుగూరు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసి కాలబెట్టడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక అడిగే వారి పైన వారి పార్టీ కార్యాలయాల పైన దాడులకు దిగితే పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడతారు అనుకోవడం వారి అవివేకమని అన్నారు. అభివృద్ధి చేతకాక అడిగే వారిపై దాడులు చేయడమే మీ సంస్కృతి ఇదే మీ ప్రజా పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకలేక ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త రకం నాటకం తెరలేపిందని అన్నారు. ఈ దాడిలో దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో మరింతగా కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు కదులుతాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగటం మానుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా వెళ్లి వారికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి రాము, యువజన విభాగమ అధ్యక్షుడు సయ్యద్ అజ్జు,బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాములు,పార్టీ నాయకులు గడ్డం వీరన్న, అటికం నాగేశ్వరరావు, జాడి ప్రభాకర్, గోగ్గల రాంబాబు,పొంబోయిన సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర సతీష్, గంగాధరి ప్రమోద్, జనగం లాలయ్య, భూక్య శ్రీను, ఆగయ్య, గంగాధరి నాగన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సభ్యత్వానికి అజయ్ రాజీనామా



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యత్వానికి వాంకుడోత్ అజయ్ ఏలియస్ బికోజి రాజీనామా చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుండాల మండల కేంద్రానికి చెందిన తాను 2007 సంవత్సరం నుండి ఉమ్మడి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో పార్టీ నిర్ణయించిన నిర్మాణానికి లోబడి ముకుందాపురం ఏరియాలో, ఇల్లందు మండలంలోని పోలారం ఏరియాలో పనిచేశానని అన్నారు. 2022 సంవత్సరంలో పార్టీ చీలిపోయిన తర్వాత సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ వైపు వచ్చానని, 2022 నుంచి 2023 వరకు పోలారం ఏరియాలో, 2024 నుంచి గుండాల మండలంలోని పనిచేస్తూ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చానని అన్నారు. గత కొంతకాలంగా తన ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక సమస్యల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించలేకపోతున్నానని, కావున పార్టీ సభ్యత్వానికి ,జిల్లా కమిటీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇంత కాలం పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# కుమ్మర కుల యువకుల ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం

**- గ్రామ కమిటీ ఎన్నిక..**







దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్)- పట్టణ కుమ్మరకుల యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని సోమవరపు బంగారి పామాయిల్ తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి సందడిగా వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కుల పెద్దల ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు.ఈ కమిటీలో భాగంగా గ్రామ అధ్యక్షుడిగా డాక్టర్ మోదంపరపు సాయి, కార్యదర్శిగా చక్రపు మధు, ఉపాధ్యక్షుడిగా చక్రపు బాలాజీ, కోశాధికారిగా సోమవరపు ప్రతాప్, లను ఎన్నిక జరగగా కమిటీ సభ్యులుగా సోమవరపు శివ, నాదెండ్ల సాయిలత, తదితర సభ్యులను ఎన్నుకున్నారు.

**-రిజిస్ట్రేషన్ లేని కుల సంఘాలు చెల్లవు**

రిజిస్ట్రేషన్ లేని కుల సంఘాలు కమిటీల నియామకాలు చెల్లవని జిల్లా టిఆర్కెఎస్ అధ్యక్షులు బాడిశ శంకర్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడి కూడా జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ తదితర ప్రధాన నాయకుల ఆధ్వర్యంలో జిల్లాలోని 23 మండలాలలో త్వరలో కమిటీలను వేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 9 మండలాల కుల సంఘాలకు సంబంధించిన కన్వీనర్ లను, కో కన్వీనర్ లను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర కమిటీ అనుమతులు మేరకు వేసిన కమిటీలు మాత్రమే చెల్లుబాటు అవుతాయని రాష్ట్ర, జిల్లా కమిటీకి వ్యతిరేకంగా ఎటువంటి కమిటీలు వేసిన ప్రధాన కుల సంఘం పరిగణంలోకి తీసుకోకూడదన్నారు. రాష్ట్రస్థాయిలో రిజిస్ట్రేషన్ నెంబర్ 87/2018 తో కుల సంఘం నడపబడుతున్నదని ఈ దిశలోనే ఆదివారం జిల్లా కుల సంఘం ఆదేశాలు లేకుండా దమ్మపేటలో స్థానిక కుల సంఘ సభ్యులు ఏర్పాటు చేసుకున్న కుల సంఘం గ్రామ కమిటీలకు రిజిస్ట్రేషన్ అనుమతులు ఉన్న తమ కుల సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రభుత్వ నుండి వెలువడే ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు రిజిస్ట్రేషన్ లేని కుల సంఘాలకు వర్తించవని ఆయన తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సాబీర్ పాషా



గుండాల,సూర్య(మేజర్న్యూస్) - మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ అస్గర్ కుమారుడు ఎస్కే సమీర్ పెళ్లి వేడుకల్లో సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హాజరై వధువు వరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, గుండాల, ఆళ్లపల్లి మండల కార్యదర్శిలు కొమరం హనుమంతు, వాగబోయిన రమేష్, ఎస్ కే సాహెబ్, కుమార్, గడ్డం శ్రీను, రవి వర్మ, ఎస్కే షాహిద్, సనప చందు, ఎస్ కే నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువజన కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**-ఆర్థిక లావాదేవీలే కారణం**

ఇల్లందుటౌన్, సూర్య(మేజర్న్యూస్)- ఇల్లందు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, యువజన విభాగం కార్యకర్త సత్తాల హరికృష్ణ సోమవారం సాయంత్రం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ పరిస్థితిని గమనించిన కుటుంబీకులు వెంటనే ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మైగ్రేన్ మాత్రలు మింగిన హరికృష్ణను పరీక్షించిన వైద్యనిపుణులు చికిత్స అందించి అబ్జర్వేషన్లో ఉంచారు. వివరాల్లోకి వెళ్తే..ఆత్మహత్యాయత్నానికి ముందుగా సామాజిక మాధ్యమంలో హరికృష్ణ తనకు ఒకవ్యక్తికి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో తనపై కేసు పెట్టారని సామాజిక మాధ్యమం వేదికగా వెల్లడించారు. సదరు కేసు విషయంలో ఇబ్బందులు పెడుతుండటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సామాజిక మాధ్యమంలో హరికృష్ణ ఓ పోస్ట్ చేశారు. తనపై పెట్టిన కేసు అక్రమమని తనపై కేసు పెట్టిన సదరు వ్యక్తి పలువురు రాజకీయ నాయకుల అండదండలతో ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. కాగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న హరికృష్ణను పరామర్శించినవారిలో సోషల్ మీడియా,యువజన విభాగం గిన్నారపు రాజేష్, జిల్లా ఉద్యమ నాయకులు సిలివేరు సత్యనారాయణ, నెమలి ధనలక్ష్మి, నిఖిల్, బీఎస్సార్, సనా రాజేష్, పలువురు బీఆర్ఎస్ నాయకుల ఉన్నారు.



# ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం




పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో సంస్థలో ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని నిర్వహించడం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది.ర్యాగింగ్ యొక్క ప్రతికూల ప్రభావం, అటువంటి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల కలిగే పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అతిథి వక్తలు ప్రసంగించారు.ర్యాగింగ్ పట్ల సంస్థ యొక్క జీరో-టాలరెన్స్ విధానాన్ని హైలైట్ చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం, చట్టాన్ని ఉల్లంఘించినందుకు శిక్షల గురించి విద్యార్థులకు సమాచారం అందించారు.గౌరవం, స్నేహపూర్వకత సూత్రాలను నిలబెట్టడానికి, ర్యాగింగ్ యొక్క ఏవైనా సంఘటనలను అధికారులకు నివేదించడానికి విద్యార్థి ప్రతినిధులు ప్రమాణం చేశారు. ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని కొనసాగించడానికి, పరస్పర గౌరవం మరియు అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడానికి ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ కమిటీ, ప్రభుత్వ వైద్య కళాశాల, ఏడిఎంఈ , డీన్ ప్రిన్సిపాల్ డాక్టర్ .ఎం శ్రీహరి రావు, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, పాల్వంచ ఎస్ ఐ కె.సుమన్,షీ టీం ఎస్ఐ రమాదేవి,తరితర్లు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక శిక్షణ విజయవంతం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచలోని కెటిపియస్ ఎంప్లాయిస్ కాలనీలో గల యోగ విజ్ఞాన కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ పై ప్రత్యేక శిక్షణ తరగతులను ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక ట్రైనర్ అరవింద్ గోయల్‌చే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 సోమవారం వరకు వారం రోజులపాటు జరిగింది. పాల్వంచ పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి సుమారు 30 మందికి పైగా ఉద్యోగస్తులు, విద్యార్థులు ఈ శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు ఉత్సవాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక ట్రైనర్ అరవింద్ గోయల్ ప్రసంగిస్తూ నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురి అవుతూ ఉన్నారని, ఇది చాలా అత్యవసరమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ లోని ప్రత్యేక శిక్షణ అని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉంటూ వారు జీవితంలో ముందుకు పోవడానికి ఇది మంచి సదవకాశమని ఆయన తెలిపారు. శరీరంలోని అనేక రుగ్మతలను దూరంగా చేసుకొని మంచి జీవితాన్ని మంచి నడవడికను కొనసాగించడానికి విద్యార్థులకు ఉద్యోగస్తులకు, ఇతర రంగాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ఇది చాలా ఉపయోగకరమైనటువంటి కార్యక్రమం అని పాల్వంచ, కొత్తగూడెంలో ఉన్నటువంటి ప్రజలు భవిష్యత్తులో నిర్వహించబోయే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక శిక్షణ తరగతులలో చేరాలని ఆయన కోరారు. యోగ విజ్ఞాన కేంద్రంలోని మరొక ప్రత్యేక యోగా గురువు పట్టాభి రామారావు మాట్లాడుతూ ఈ యోగా కార్యక్రమాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ అనేది జీవితంలో ప్రతి ఒక్కరి ఆయుష్షుని, జ్ఞాపకశక్తిని పెంచుకొనడానికి ఉపయోగపడుతుందని, వివిధ వయసుల వారికి రకరకాల ప్రత్యేక కోర్సులు ఉన్నాయన్నారు. ఐదు సంవత్సరాల వయసు నుండి అత్యధిక వయసు వరకు ప్రతి ఒక్కరు కూడా దీనిలో చేరటానికి అవకాశం ఉన్నదని కనుక భవిష్యత్తులో జరగబోయే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రత్యేక కోర్సులలో చేరాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే టి పి ఎస్ థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగస్తులు, విద్యార్థులు, టీచర్లు, లెక్చరర్లు ఈ వారం రోజులు పాటు పాల్గొని ప్రత్యేకమైనటువంటి శిక్షణను ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో తీసుకున్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జెండా ఆవిష్కరించిన ఎస్కె ఉమర్

**–అమరుల ఆశయ సాధనకై పోరాడాలని కార్యకర్తలకు పిలుపు**



జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) – మండలంలోని రాచబండ్ల కోయగూడెం గ్రామంలో అమరులైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,జిల్లా కార్యద్శివర్గ సభ్యులు ఎస్కె ఉమర్, మండల కార్యదర్శి వల్లోజి రమేష్ పాల్గొన్నారు. అమరుల స్తూపం వద్ద పార్టీ జెండాను ఉమర్ ఆవిష్కరించారు. రాచబండ్ల గ్రామ పార్టీ కార్యకర్తలైన ఈసాల వెంకటేశ్వర్లు, ఏనుగు రాములమ్మ, కుంజా వెంకటేశ్వర్లు ల సేవలను గుర్తుచేసారు. వారు మాట్లాడుతూ కూడు గూడు నీడ లేని పేదల కొరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు అనేక ఉద్యమాలు చేశారని,పార్టీ కార్యక్రమాల్లో కుటుంబాలను వదిలి చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. గోదావరి పరిహాక ప్రాంతంలో 11 లక్షల 50వేల ఎకరాల భూమిని ఆదివాసి పేద ప్రజలకు పోడు కొట్టించి పంచిపెట్టారని, వారికి పట్టాలు ఇప్పించారని తెలిపారు. ఆదివాసి ప్రజలకు అన్ని విధాలుగా చైతన్య వంతం చేసారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం హిందూ ఫాసిజం పేరుతో రాజ్యాంగాన్ని రద్దు చేయాలనె కుట్రతో మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెస్తోందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు,పరిశ్రమలు ప్రైవేటు పరం చేస్తు అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసులను అడవులలో నుంచి గెంటివేయాలని నూతన అటివి సంరక్షణ చట్టాలను తీసుకొస్తుందన్నారు. కేంద్రం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని,కార్మికులు సాధించుకున్న 44 లేబర్ చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను తెస్తుందన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీలకు తాకట్టు పెట్టడమేనని బిజెపి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అమరుల ఆశయ సాధన కొరకు పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతయ్య, తెల్లం వెంకట్రావు, జవ్వాజి నరసింహారావు, కూరాకుల నరసింహారావు, బత్తుల గోపి, వీరస్వామి, అశోక్, కళ్యాణి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి

**–వ్యాపారరంగానికి కొత్తగూడెం కేంద్రంగా మారుతోంది**
**–ఇంధన 'ఫిల్లింగ్ స్టేషన్'ను ప్రారంభించిన... కూనంనేని**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) వినియోగదారులకు మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమవుతుందని, వ్యాపారులు ఆ దిశగా సేవలందించి వినియోగదారులను పెంచుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జేపీ గోయల్ ఫిల్లింగ్ స్టేషన్, హెచ్ పి బంకును సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, చుంచుపల్లి, పాల్వంచ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడానికి అనుకూలమైన పట్టణాలని, ఇప్పటికే పెద్ద వ్యాపార సంస్థలు స్థాపించబడ్డాయని, మరిన్ని సంస్థలు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బ్యాంకు ఏర్పాటుచేసిన నిర్వాహకులు మహావీర్ అగ్రవాల్, మనీష్ కుమార్ అగ్రవాల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజనల్ పోలీసు అధికారు రహమాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ పోడు భూముల నిలుపుదల చేసిన నష్టపరిహారాన్ని మంజూరు చేయాలి

**–సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతులు.**



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి పోడు భూములు కోల్పోయిన రైతులకు మంజూరైన నష్టపరిహారాన్ని విడుదల చేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట కలిసి దరఖాస్తు అందజేశారు. 2018 సంవత్సరంలో ఒకనెల్లిపాక రెవెన్యూ పరిధిలో మొండికుంట గ్రామానికి చెందిన పోడు వ్యవసాయదారుల భూమి కోల్పోయిన రైతులకు ఒక ఎకరానికి రూ 4లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ప్రభుత్వంలో స్థానిక రెవెన్యూ అధికారులు నకిలీ పోడు వ్యవసాయదారుల పేర్లను జాబితాలో చేర్చడం అవార్డు అయిన తర్వాత తమకు రావాల్సిన నష్టపరిహారాన్ని నిలుపుదల చేశారని వారు తెలియజేశారు. 1) తోవిటి యాదగిరి చారి తండ్రి/వెంకటాచారి 8.33 ఎకరాల 33 కుంటలు,35 3000000, 2) సంగు దశరథ తండ్రి/సోమ లింగయ్య 8:12 కుంటలు 33 200000. 3) పశువుల మల్లయ్య తండ్రి/వెంకయ్య 11:12 కుంటలు 45 2000000. ఈ విషయంపై స్పందించిన సబ్ కలెక్టర్ విచారణ చేపట్టి సంబంధిత బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## సమస్యలను పరిష్కరించాలని వినతి

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)– గుండాల ప్రభుత్వ వైద్యశాలలో



నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని డిఎంహెచ్వో విజయలక్ష్మికి నవచైతన్య యువజన సంఘం అధ్యక్షులు ఆజాద్ సోమవారం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పోస్టుమార్టం మార్చురీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎవరైనా చనిపోతే పోస్టుమార్టం ఇల్లందు తీసుకు వెళ్ళవలసి వస్తుందని కొన్నిసార్లు వెళ్లిన రోజు పోస్టుమార్టం జరుగక బాడీ డి కంపోస్ అవుతుందన్నారు. మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేయాలని ప్రెగ్నెంట్ మహిళలకు పిహెచ్సి లోనే స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని శెట్టుపల్లి, సాయనపల్లి, ముత్తాపురం సబ్ సెంటర్లలో కరెంట్ టాయిలెట్స్ సమస్యల్ని పరిష్కరించాలని ముగ్గురు రెగ్యులర్ స్టాఫ్ నర్సులను కేటాయించాలని డిఎంహెచ్ఓకు యాస్పేరేషన్ బ్లాక్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వినయ్, ఉదయ్, సతిష్ పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా ప్రపంచ కప్ విజయోత్సవ ర్యాలీ

**–క్రికెట్ పై మక్కువ చాటిన వాకింగ్ క్లబ్,ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – భారత మహిళా క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా జట్టుతో జరిగిన మ్యాచ్ లో గెలిచి విశ్వ విజేతగా నిలిచిన సందర్భంగా జూలూరుపాడు వాకింగ్ క్లబ్,ఆరోగ్య జీవనయాత్ర సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. క్రికెట్ ఆటపై ఉన్న మక్కువను వాకర్స్ చాటుకున్నారు. మండల ప్రధాన రహదారి వెంట ర్యాలీగా వెళ్లి భారత మహిళా క్రికెట్ జట్టుకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ప్రపంచ కప్ లో భారత క్రికెట్ పలు బలమైన దేశాల జట్లతో తలపడి ఫైనల్ మ్యాచ్ కు అర్హత సాధించిందని, ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా లాంటి బలమైన ప్రత్యర్థి తో తలపడి చిరస్మరణీయ విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచిందని పేర్కొన్నారు. క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలాతో లిఖించదగిన రోజని తెలిపారు. మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు అభినందనలు తెలుపుతూ దేశ భక్తిని చటారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్,ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు తిప్పర్తి (ప్లాస్టిక్) శివ,షేక్ జానీ, బండ్ల వెంకట్,పెండ్యాల నరేష్,తాళ్లూరి నవీన్,వేల్పుల బోసు, ఉసికెల భాస్కర్, రమేష్, సాయి,సైదులు నాయక్, వేముల నాగేశ్వరరావు, గురునాథం, సక్రు, గుత్తా మురళి,దయానంద్, గ్రామీణ వైద్యులు ఉసికెల నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 04, నవంబర్ 2025

## చిర్రాజు గిరిజన మహిళా ఇసుక సొసైటీ

# సమస్యలను పరిష్కారం చేయాలి

-బైలాకు విరుద్ధంగా ఉన్న సభ్యులను తొలగించాలి.
-చీమలపాడు ఇసుక నూతన కమిటీని ఎన్నుకోవాలి.
- మాజీ మండల ప్రజా ప్రతినిధి ఆగడాలను అరికట్టాలి.
-సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన పీవో.
-సిపిఐఎంఎల్ మాసలైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కమిటీ..






భద్రాచలం ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్)- చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ లో చిర్రాజుల గిరిజన మహిళా సొసైటీ ఏర్పాటు చేసుకొని గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో ఆశగా ఇసుక ర్యాంపుని మొదలు పెట్టాలని సభ్యులు చూసినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు గిరిజన సొసైటీని మొత్తం వాళ్ళ చేతిలోకి తీసుకొని సొసైటీ సభ్యుల్ని మోసం చేస్తూ సంవత్సర కాలం నుండి ఇసుక ర్యాంపు ని నడవనీయకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని వారన్నారు. చేనుపాడు ఇసుక ర్యాంపు అనేక సందర్భాల్లో వివాదాలకి గురవుతున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు మండల డివిజన్ ఉన్నత అధికారులు ఏమి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని వారు అన్నారు. సొసైటీని ఇసుకరామ్ పనిలో ఉన్న గ్రామాలకి సంబంధించిన సభ్యుల్ని చేర్చి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఇసుక ర్యాంపుని మొదలుపెట్టాలని వారు అన్నారు. సోమవారం ఐటిడిఏ ఆఫీస్ ఎదుట సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం పిఓ కీ వినతిపత్రం అందజేశారు, పిఓ సానుకూలంగా స్పందించి ఈ సమస్యని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులు కొంతమంది ప్రజాప్రతినిధులు ఇసుకరాంపు పట్ల ఇబ్బందులకు గురిచేస్తే రానున్న రోజుల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయన్న, చర్ల మండల కార్యదర్శి పాలెం చొక్కాయ్య, మండల కమిటీ సభ్యులు పాలెం నాగరాజు, పరిష్క రాజు, కనితి రాజు, కల్లూరు కృష్ణ, ఇరప నాగేంద్ర, ఎలగల రాజు, ఇరుప సామ్రాజ్యం, ఎలగల విజయలక్ష్మి, వెలగల శాంతకుమారి, వీరప్ప, రాజేశ్వరి, కాక పార్వతి, సబ్కా వెంకటరమణ, బొకే సత్యవతి, కనితి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం





భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)-కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్ర్యం సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని సిపిఐఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు తెచ్చల రంగారెడ్డి అన్నారు. భూమి,భక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు.ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు, కార్మిక, యువజన పరిష్కారం కాలేదన పేదరికం దేశంలో తాండవిస్తుందని ధరల పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు. విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పైగా దేశంలో మతకలహాలను దూరం అహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడుకుంటున్నారని ఆ ఫలితంగా దేశము అభివృద్ధి కుంటుపడుతుందని దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ, యువకులు నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని.సాగు రంగం సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం మన విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు మీ ఆశయాన్ని సాధిస్తామని నినాదాలు చేశారు.ఈ సభలో డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి ,కుమారి, కృష్ణవేణి, షకీరా, నసీమా ,పిరుదోజు,శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించ లేదు

-వివరణ ఇచ్చిన భద్రాచలం దేవస్థానం ఈవో



భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) -జై శ్రీరామ్ ప్రచార మాధ్యమాల లో కార్తీక దీపాలు పడేసిన పారిశుద్ధ్య కార్మికురాలు. విషయంలో భక్తులకు ఆలయము ఈవో వివరణ ఇచ్చారు..గత సంవత్సర కాలంగా ఆలయ గాలిగోపురం ప్రక్కనగల పొగడ చెట్టు వద్ద దీపాలు పెట్టుట నిషేధించి గోశాల ప్రక్కన దీపారాధనలకు ఏర్పాటు చేయడమైనది. పొగడ చెట్టు వద్ద దీపాలు పెట్టుట వలన చెట్లు మాడిపోయి ఎండిపోయే అవకాశం ఉన్నందున మరియు గ్రీన్ భద్రాద్రి వారి సూచనల ప్రకారం ఇట్టి నిర్ణయం తీసుకోవడం అయినది.భక్తులకు స్వీపర్ చెప్పినను వినకుండా చెట్టు మొదట్లో దీపాలు పెట్టుట జరిగినది. అట్టి దీపాలను గట్టు క్రింద పెట్టుట జరిగినది. అంతేకానీ భక్తులకు అసౌకర్యం కలిగించ లేదని సదరు వీడియోలో ఉన్న స్వీపర్ గత పది సంవత్సరాల పైబడి దేవస్థానంలో పనిచేయుచున్నారు ఆమె క్రిస్టియన్ కాదు దీపాలు చెట్టు మొదట్లో పెట్టవద్దన్నందుకు కోపగించుకొని సదరు భక్తులు అట్టి వీడియో వైరల్ చేసి ఉన్నారు అంతేకానీ భక్తులకు దీపారాధనలు చేయుటకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యం కల్పించడం జరిగిందని దేవస్థానం ఈవో తెలిపారు.

## ఎంపిడిఓ పురేటి అజయ్ ను సన్మానించిన మాల మహానాడు నాయకులు



జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)-జూలూరుపాడు మండల నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన పురేటి అజయ్ ను మండల మాల మహానాడు నాయకులు సన్మానించారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో అజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఉద్యోగ బాధ్యతలు పొందిన సందర్బంగా శాలువా కప్పి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ మండల మాల మహానాడు అధ్యక్షులు బుడిపూడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పోతురాజు రామారావు, మండల నాయకులు ఇల్లంగి తిరపతి పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా మల్కం వీరభద్రం ఎన్నిక

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-మండల కేంద్రం జూలూరుపాడు చంద్రుగొండ ఆటో అడ్డ యూనియన్ ప్రెసిడెంట్ గా మల్కం వీరభద్రం ఎన్నికైయ్యారు.యూనియన్ సభ్యులు అనంతారం గ్రామానికి చెందిన వీరభద్రం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వైస్ ప్రెసిడెంట్ కొమ్మిగిరి కామేశ్వరరావు,సెక్రటరీ పత్తిపాటి మోహన్, కోశాధికారి నేలాల అశోక్, సలహాదారులుగా తాటి అరుణ్ కుమార్, కాకటి నరసింహారావు, బాపట్ల పూర్ణచంద్రరావు, వలమల సామేలు, జమలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం

**-సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధనకు ఇదొక ముందడుగు**
**- ఓబీ, ఫ్లైయాష్ లోని రేర్ ఎర్త్ ఎలిమింట్ల వెతికితీతకు పరిశోధన**
**-దేశ, విదేశాల్లో కీలక ఖనిజ వ్యాపారాల పరిశోధనలకు పరస్పర సహకారంతో ముందుకు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని, వీటిలో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న జె ఎన్ ఏ ఆర్ డి డి సి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు.భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ సింగరేణి తో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాఠశాలలలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలి

**–అడిషనల్ కలెక్టర్ విద్యా చందన**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరగవాగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యానంబైలు లను అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) విద్యా చందన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జడ్పీహెచ్ఎస్ కరకవాగు పాఠశాలలో110 మంది విద్యార్థులకు గాను,ఎఫ్ఆర్ఎస్‌లో 69 మంది మాత్రమే హాజరయ్యారని,విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా 100% ఉండేలా చూడాలని,ఎంఓఎంబి లో మంజూరైన టాయిలెట్స్ నిర్వహణ గ్రాంట్ తో వెంటనే వినియోగంలోకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్పెషల్ కాంపెయిన్ లో భాగంగా గదులలో ఉన్న స్క్రాప్ ను వెంటనే మున్సిపాలిటీ వారి ద్వారా పాఠశాల నుంచి తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, తరగతి గదులను వినియోగంలోకి తేవాలన్నారు. అదేవిదంగా ప్రయోగశాల విద్యార్థులకు అందుబాటులో, వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డి ఎక్కువగా పెరిగి ఉన్నందున, స్థానిక మున్సిపాలిటీ వారిచే, సానిటరీ వర్కర్స్ చే శుభ్రం చేయించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ను రెగ్యులర్ గా వినియోగిస్తూ ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీకి సంబంధించిన పాఠ్య అంశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి, వారు వినియోగించేలా చూడాలన్నారు. జడ్పీ హెచ్ ఎస్ యానంబైలును సందర్శించి, పాఠశాలలో శిదిలావస్థలో ఉన్న రెండు గదులను వెంటనే తొలగించేటట్లు ప్రపోసల్ సమర్పించాలని, వంట వారు శిథిలమైన గదిలో ఉండకుండా, మరొక చోట వంట చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను డైనింగ్ హాల్లో జరిగే విధంగా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్డు కొరకు మంజూరైన గ్రాంట్ వివరాలు, పనులు ఆగిన కారణాలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు. పాఠశాల ఆవరణలో వినియోగంలో లేని మరుగుదొడ్లు 4 వరకు ఉన్నాయని, వాటిని వెంటనే వినియోగం లోకి తెచ్చుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. యానంబైలు, ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరు అవడం తో, ఇద్దరు ఉపాధ్యాయులకి ఒకే రోజు సెలవుని ఏ విధంగా మంజూరు చేశారో, సంబంధిత వివరాలను జిల్లా కార్యాలయానికి పంపమని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్శనలో పాల్వంచ ఎంపీడీవో, భాస్కర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్,కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కుమార్, పుల్లారావు, ఏపిఓ రంగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5న గూగులోత్ ధర్మ బత్తుల భీస్మారావుల వర్ధంతి

**-హాజరు కానున్న సిపిఎం అగ్రనేతలు**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–ఈ నెల 5వ తేదీన అమరవీరులు గూగులోత్ ధర్మ బత్తుల భీస్మారావుల వర్ధంతి కార్యక్రమం ఉంటుందనీ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సిపిఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గూగులోత్ ధర్మ రెండవ వర్ధంతి ఉదయం సుజాతనగర్ మండలం మంగపేట గ్రామంలో ఉంటుందని, ధర్మ రెండవ వర్ధంతి సందర్భంగా స్తూపం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందనీ తెలిపారు. అదేరోజు సాయంత్రం మావోయిస్టుల చేతిలో అతి కిరాతకంగా హత్య గావించబడిన అమరజీవి బత్తుల భీస్మారావు నలబయ్యావ వర్ధంతి కార్యక్రమం భద్రాచలంలో ఉంటుందని,ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర పై పుస్తక ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అమరవీరుల వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎంపీ మీడియం బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుని భవిష్యత్ పోరాటాలకు స్పూర్తి దాయకంగా వీరిరువురి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులు,సానుభూతి పరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందటం విచారకరం

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆర్టీసీ బస్సు–టిప్పర్ లారీ ప్రమాదం పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో విస్మయం వ్యక్తం చేశారు. కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం మర్వక ముందే మరో తీవ్ర దుర్ఘటన 19 కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిందన్నారు. మృతి చెందిన వారికీ సంతాపం తెలుపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యూవతిలు మృతి చెందడం చాలా బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటంబాలను ఆదుకోవాలని ఇటువంటి విషాదకరమైన ఘటనలు జరగకుండ ప్రభుత్వాలు తగిన కఠిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు.

## గిరిజన విద్యాలయాల్లో ఉద్యోగాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ఆర్సి సూర్య( మేజర్ న్యూస్)– తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలల్లో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ పోస్టులు (పొరుగు సేవలు)ల నియమాక భర్తీకి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితను ఖమ్మం రీజియన్ కార్యాలయం, ఐటీడీఏ ఆర్సిఓ గురుకులం కార్యాలయంలో అందుబాటులో కలదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరము నకు ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలలో ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్ (పొరుగు సేవలు)ల ఖాళీల నియామకం కొరకు 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 5 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించటం జరిగినదనీ తెలిపారు. వాటి సంబందిత తాత్కాలిక మెరిట్ జాబితాను ఈనెల 4వ తేదీ నుండి 6 వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం. ఐటిడిఏ భద్రాచలం వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉండుననీ ఆయన అన్నారు. కావున ధరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లైతే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మంరీజియన్ వారి కార్యలయం వద్ద కార్యాలయ పనివేళలో మాత్రమే సమర్పించగలరనీ, దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని కోరుచూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు.